WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

తెలుగు దిన పత్రిక

NETI DARSHINI TV TELANGANA

రంగారెడ్డి, నల్గొండ | సంపుటి : 01 | సంచిక : 01 | శుక్రవారం 15 - 11 - 2024 | ఎడిటర్ : కట్ల సత్యనారాయణ | పేజిలు : 4 | వెల : 3

## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు



నేటి దర్శిని, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. నగరంలోని పలు ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 473గా నమోదైంది. గురువారం ఉదయం రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ మంచు

2

## ఎన్నికల అధికారిని చెప్పుతో కొట్టిన అభ్యర్థి అరెస్టు



నేటి దర్శిని, జైపూర్: రాజస్థాన్ రాష్ట్రం డియోలీ-ఉనియారా నియోజకవర్గ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. బుధవారం రోజు జరిగిన ఉపఎన్నిక పోలింగ్ హింసాత్మకంగా మారింది. ఓ అధికారిని స్వతంత్ర అభ్యర్థి నరేశ్ మీనా చెంపదెబ్బ కొట్టడం సంచలనంగా మారింది. అధికారికి, అభ్యర్థికి మధ్య చెలరేగిన వివాదం పలు హింసాత్మక ఘటనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో నాటకీయ పరిణామాల మధ్య నేడు

2

# విద్య, ఉద్యోగ అవకాశాలకు ఇదే మార్గం



- రిజర్వేషన్లు పెరగాలన్నా గణన జరగాల్సిందే
- విద్యార్థులకు నాసిరకం భోజనం పెడితే జైలే
- ప్రజాప్రతినిధులు స్కూళ్లను సందర్శించాలి
- బాలల దినోత్సవ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి

నేటి దర్శిని, హైదరాబాద్ : సమాజం నుంచి వచ్చిన డిమాండ్ మేరకు కుల గణన చేపట్టాం. జనాభా దామాషా ప్రకారం నిధులు అందాలంటే కుల గణన జరగాలి. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కుల గణన జరగాలి. రిజర్వేషన్లు పెరగాలంటే కుల గణన జరగాలి. దీనిపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మళ్లీ కుట్రలకు

2

## గ్రూప్-4 ఫలితాలు విడుదల

నేటి దర్శిని, హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 తుది ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గానూ 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం గురువారం సాయంత్రం ఫలితాలను వెల్లడించి ంది. పూర్తి వివరాల కోసం టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

## తప్పుడు కేసులతో నా భార్యను ఇబ్బంది పెట్టారు



నేటి దర్శిని, బెంగళూరు: తప్పుడు కేసులతో నా భార్యను ఇబ్బంది పెట్టారని, నేను 40ఏళ్ల క్రితమే మంత్రిని అయ్యానని, 14 ఇంటి స్థలాలకోసం ఎందుకు తప్పు చేస్తానని సీఎం సిద్దరామయ్య ప్రశ్నించారు. టి నరసీపురలో బుధవారం రూ.470 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం

2

## వాట్సాప్‌ను బ్యాన్ చేయాలంటూ పిల్



నేటి దర్శిని, న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం వాట్సాప్‌ను నిషేధించేలా మార్గదర్శకాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పిల్‌ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఓమన్‌కుట్టన్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఈ పిల్ దాఖలు చేశారు. ఐటీ చట్టం - 2021 మార్గదర్శకాలకు కట్టుబడని వాట్సాప్‌పై నిషేధం విధించాలని కోరారు. రాజ్యాంగంలో 21 అధికరణలోని ప్రాథమిక హక్కులను

2

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

నేటి దర్శిని, అమరావతి : కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలోని వైసీపీకి షాక్ ఇచ్చింది. వైసీపీ ఎమ్మెల్సీపై అనర్హత వేటు వేయడంతో ఉప ఎన్నికలు వస్తాయని భావించిన వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు జారీ చేసి నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు ఈసీఐ వెల్లడించింది. గతంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అనర్హుడు

2




# వైసీపీ పాలనపై సంచలన వ్యాఖ్యలు



నేటి దర్శిని, అమరావతి : ఏపీలో ఐదేళ్ల పాటు పాలన కొనసాగించిన వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దురదృష్టవశాత్తు 2019లో నేరస్తులు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో రఘురామకృష్ణరాజు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసిందని విమర్శించారు. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశామని పేర్కొన్నారు. క్రిమినల్స్ మైంట్‌సెట్‌తో ఉన్న వ్యక్తులు అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి, రాజ్యాంగ విధానాలకు, వ్యవస్థలకు గౌరవం ఇవ్వరని విమర్శించారు. సుప్రీం కోర్టు జడ్జిలను వదలలేదు, పార్టీ కార్యకర్తలను వదలలేదని వివరించారు. సొంతపార్టీ ఎంపీని కూడా దారుణంగా హింసించిన చరిత్ర గత పాలకులదని

2

# లోకేశన్నా నన్ను వదిలెయ్..!

నేటి దర్శిని, అమరావతి : శ్రీరెడ్డి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. వైఎస్ జగన్ ఫాలోవర్ అయిన శ్రీరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష తెలుగుదేశం ప్రభుత్వంపై విరుచుకుపడింది. లోకేశ్‌తో పాటు ఇతర నేతలపై ఆమె తనదైన శైలిలో కామెంట్స్



2

# చంద్రబాబు కీలక నిర్ణయం

నేటి దర్శిని, అమరావతి : పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గడచిన ఐదేళ్లలో 227 ఎంఓయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు, ఎవరూ మనుగడ సాధించలేని పరిస్థితి ఉందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా అప్పులు పెట్టారని విమర్శలు చేశారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదని గుర్తుచేశారు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా

2



# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

మొదటిపేజీ తరువాయి

కమ్మేసింది. ఫలితంగా విజిబిలిటీ సున్నాకి పడిపోయింది. రోడ్లపై వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఉదయం 9 గంటల సమయంలోనూ సూర్యుడు కనిపించని పరిస్థితి. విజిబిలిటీ జీరోకు పడిపోవడంతో విమాన, రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు సాగించే సుమారు 300కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు పేర్కొంది. మొత్తం ఢిల్లీకి రావాల్సిన 115 విమానాలు, రాజధాని నుంచి బయలుదేరాల్సిన 226 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. సగటున 17 నుంచి 54 నిమిషాలు ఆలస్యంగా విమానాలు నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఈ పొగమంచు రైళ్ల రాకపోలకపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

# ఎన్నికల అధికారిని చెప్పుతో కొట్టిన అభ్యర్థి అరెస్టు

మొదటిపేజీ తరువాయి

నరేశ్ మీనాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంరవత ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాజస్థాన్‌లో డియోలీ-ఉనియారాతోపాటు ఏడు నియోజకవర్గాలకు బుధవారం ఉపఎన్నిక జరిగింది. డియోలి-ఉనియారా నియోజకవర్గం తరఫున నరేశ్ మీనా అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డారు. దీంతో అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీలోకి దిగారు. అయితే నిన్న పోలింగ్ జరుగుతుండగా ఎన్నికల డ్యూటీలో ఉన్న సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్(ఎస్డీఎం) అమిత్ చౌదరిపై నరేశ్ దాడి చేశారు. బలంగా అధికారి చెంపపై కొట్టి దుర్భాషలాడారు. ఆ బూత్‌లో మూడు అదనపు ఓట్లను చేర్చేందుకు అధికారి చౌదరి కుట్ర పన్నారని మీనా ఆరోపించారు. అయితే దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అతన్ని అరెస్టు చేసేందుకు పోలీసులు పెద్దఎత్తున అతని నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద హైడ్రామా చోటు చేసుకుంది.

# తప్పుడు కేసులతో నా భార్యను ఇబ్బంది పెట్టారు

మొదటిపేజీ తరువాయి

ఈడీ, సీబీఐ, ఐటీలను దుర్వినియోగం చేస్తోందన్నారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టారని ప్రస్తుతం నన్ను, నా భార్యను టార్గెట్ చేశారన్నారు. బీజేపీ రాష్ట్రంలో ఇప్పటివరకు సొంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. ఆపరేషన్ కమల ద్వారా మాత్రమే అధికారంలోకి వచ్చిందని, ఈసారి 50 మంది ఎమ్మెల్యేలకు తలా రూ.50కోట్లు ఆఫర్ ఇచ్చారని ఆరోపించారు. యడియూరప్ప, బొమ్మై, అశోక్‌లకు ఇంత సొమ్ము ఎక్కడనుంచి వచ్చిందని, వారేమైనా ప్రింట్ వేశారా..? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐదు గ్యారెంటీల అమలుపై బీజేపీ, జేడీఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1.20 లక్షల కోట్లు అభివృద్ధికి కేటాయించిందన్నారు. టి నరసీపుర రూపురేఖలు మారనున్నాయన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మహదేవప్పతోపాటు మంత్రులు వెంకటేశ్, ఎంసీ సుధాకర్, ఎంపీ సునిల్‌బోస్, గ్యారెంటీ అమలు కమిటీ వైస్ చైర్మన్ పుష్ప అమరనాథ్, ఎమ్మెల్సీలు యతీంద్ర సిద్దరామయ్య, డాక్టర్ తిమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు.

# వాట్సాప్‌ను బ్యాన్ చేయాలంటూ పిల్

వాట్సాప్ ఉల్లంఘిస్తోందని పిటిషనర్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు, భద్రతకు ఈ యాప్ ముప్పుగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వానికి సహకరించకుండా, తన టెక్నాలజీలో మార్పులకు అంగీకరించని వాట్సాప్‌ను దేశంలో కార్యకలాపాలు కొనసాగించేందుకు అనుమతించకూడదు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న అనేక వెబ్‌సైట్స్ యాప్స్‌ను కేంద్రం గతంలో బ్యాన్ చేసింది" అని పిటిషనర్ పేర్కొన్నారు. కానీ సుప్రీం కోర్టు మాత్రం ఈ పిల్‌ను తిరస్కరించింది. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది.

# వైసీపీ పాలనపై సంచలన వ్యాఖ్యలు



మొదటిపేజీ తరువాయి

అన్నారు. వైసీపీ పాలకులు రఘురామరాజును మానసికంగా, శారీరకంగా హింసించారని ఆరోపించారు. సొంత ఎంపీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమైన విషయమని అన్నారు. వైసీపీ అరాచకపాలనపై వ్యతిరేకంగా ఉన్న ఓట్లు చీలనివ్వకూడదని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు




మొదటిపేజీ తరువాయి

అంటూ మండలి చైర్మన్ వేటు వేశారు. దీంతో రఘురాజు హైకోర్టులో సవాలు చేశారు. వాదోపవాదాలు విన్న తరువాత మండలి చైర్మన్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ రఘురాజు అనర్హత వేటు చెల్లదని, ఆయన ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని తీర్పునిచ్చింది. హైకోర్టు తాజాగా ఇచ్చిన ఉత్తర్వుతో ఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మొన్నటి ఎన్నికల్లో విజయనగరం జిల్లా ఎస్ కోట నియోజకవర్గ స్థానంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు వైసీపీ టికెట్ ఇవ్వొద్దని వైసీపీ ఎమ్మెల్సీ రఘురాజు వైసీపీ అధినేత జగన్‌ను కోరారు. అధిష్టానం శ్రీనివాస్ కు టికెట్ ఇవ్వడంతో మనస్తాపానికి గురైన రఘురాజు, తన కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి టీడీపీకి అనుకూలంగా పని చేసినట్లు వైసీపీ నేతలు మండలి చైర్మన్ మోషేన్ రాజుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మోషేన్ రాజు రఘురాజుపై అనర్హత వేటు వేశారు. దీనిపై రఘురాజు హైకోర్టును ఆశ్రయించారు.

# లోకేశన్నా నన్ను వదిలెయ్..!

మొదటిపేజీ తరువాయి

చేస్తూ రెచ్చిపోయింది. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విమర్శలు చేసిన నేతలకు కూటమి సర్కారు చుక్కలు చూపిస్తున్నది. ఇప్పటికే పలువురు నేతలు అరెస్టయ్యారు. తాజాగా శ్రీరెడ్డిని సైతం అరెస్టు చేస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఆమెపై అనకాపల్లితో పాటు రాజమండ్రిలోనూ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌తో పాటు మంత్రి లోకేశ్‌కు లేఖ రాశారు. ఈ లేఖ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నది.

## అటవీ భూముల ఆక్రమణకు 'కడియం' యత్నం



నేటి దర్శిని, ధర్మసాగర్ : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, దేవునూర్ గ్రామాల శివారులో ఆక్రమణకు గురవుతున్న అటవీ భూములపై కలెక్టర్ సమ గ్ర విచారణ చేపట్టాలని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం ధర్మసాగర్ మండలం ముప్పారంలో మాజీ ఎంపీటీసీ మేకల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన త ర్వాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య భర్త నజీర్, వారి అనుచరులు అటవీ భూములను ఆక్రమించుకుంటున్నార ని ఆరోపించారు.

# చంద్రబాబు కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగామని ఉద్ఘాటించారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమేనని సీఎం చంద్రబాబు తెలిపారు. 2047కి భారత్ నెంబర్‌వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనేలా ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

- ఏపీ గ్లోబల్ డెస్టినేషన్‌గా..

"ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా ప్రభుత్వ విధానం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది మా లక్ష్యం. 20 లక్షల మంది ఉపాధి పొందేలా ఈ విధానాలు రూపొందించాం. రూ. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం. అలాగే 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశాం. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశాం. ఏ విధానమైనా యువతకు ఉపాధి కల్పించటమే ప్రధాన ఉద్దేశం.ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన ఈ పాలసీలు రూపొందాయి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్య, ఉద్యోగ అవకాశాలకూ ఇదే మార్గం



మొదటిపేజీ తరువాయి

తెరలేపుతున్నారు. వాటిని తిప్పికొట్టే బాధ్యత విద్యార్థులదే. కుల గణన వల్ల ఏ ప్రభుత్వ పథకాలూ ఆగవు. ఏ ఒక్క పథకాన్నీ తొలగించం. మీకు ఇంకా ఎక్కువ నిధులను కేటాయించడానికే ఈ కుల గణనను చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కుల గణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టే జన గణనలో భాగం అయ్యేలా చూద్దామని, కేంద్రం మెడలు వంచి, కుల గణనను అందులో చేర్చేలా, రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంచేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో ఆహారాన్ని పెడితే ఊరుకోబోమని, నాసిరకం అన్నం పెట్టేవారు, సరఫరాదారులు కటకటాలపాలేనని హెచ్చరించారు. సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.

పండిట్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో 'బాలల దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ముందుగా నెహ్రూ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అంగన్‌వాడీ విద్యార్థుల కోసం 'ప్రియదర్శిని' పేరిట రూపొందించిన పాఠ్య పుస్తకాన్ని, ప్రత్యేక యూనిఫామ్‌ను, తెలంగాణ విద్యా ప్రత్యేక సూచికను ఆవిష్కరించారు. చెడు వ్యసనాలకు బానిసలం కాబోమంటూ విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "కలెక్టర్లు వారంలో రెండుసార్లు పాఠశాలలు, గురుకులాలను సందర్శించాలని ఆదేశించాం. అలాగే, నాతో సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా సందర్శించాలి. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు వినాలి. విద్యార్థులే తెలంగాణ ఆత్మ గౌరవం. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకపోతే వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసే బాధ్యత ప్రభుత్వానిది" అని స్పష్టం చేశారు. లని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే, వారు కోరిన ఉద్యోగం ఇచ్చే బాధ్యత తనదని చెప్పారు.

# నరేందర్‌రెడ్డి బెయిల్ కోసం పిటిషన్

నేటి దర్శిని, వికారాబాద్ : లగచర్ల ఘట న కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని వికారాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ లీగల్ టీమ్ తరఫున న్యాయవాదులు శుభప్రద్ పటేల్, రాంచందర్‌రావు, రమేశ్‌గౌడ్, అశోక్, వెంకట్‌రెడ్డి, జగ న్, వేణుగోపాల్‌రావు, లక్ష్మణ్, పరమేశ్ తదితరులు గురువారం వికారాబాద్ జిల్లా కోర్టు లో ఈ పిటిషన్ వేశారు. అంతకు ముందు నోటీసు ఇవ్వడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను లీగల్ టీమ్ కలవగా, నోటీసు తీసుకోవడానికి నిరాకరించారు. న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాలతో ఎట్టకేలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆ నోటీసును స్వీకరించారు. అనంతరం నరేందర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సోమవారానికి వాయిదా వేసినట్టు బీఆర్ఎస్ లీగల్ టీం సభ్యులు తెలిపారు.

WWW.NETIDARSHINI.COM
నేటి దర్శిని
తెలుగు దిన పత్రిక

## ఎర్రమాద రంగారెడ్డికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు.



**గుర్రంపోడు:నవంబర్ 14(నేటి దర్శిని) :** గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఎర్రమాద ఉపేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ల తండ్రి ఎర్రమాద రంగారెడ్డి దశదినకర్మ సందర్భంగా గురువారం గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు ములకలపల్లి గ్రామానికి వెళ్లి ఎర్ర మాద రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రంగారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, జాల మల్లయ్య,వనమాల మహేందర్,కొండపల్లి గిరి,మేడి లింగయ్య కుందారపు యాదగిరి పోలేపల్లి,పోలేపల్లి యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలు సమగ్రంగా పొందుపరచాలి: డిప్యూటీ తహసీల్దార్ ఫరీదుద్దీన్.



**గుర్రంపోడు:నవంబర్ 14(నేటి దర్శిని) :** గుర్రంపోడు మండలంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను డిప్యూటీ తహసీల్దార్ ఫరీదుద్ధిన్ పరిశీలించారు.గురువారం మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. తమ ఇంటికి వచ్చే అధికారులకు ప్రజలు తమ సమగ్రమైన వివరాలను తెలిపి సర్వేకు సహకరించాలని కోరారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన హైదరాబాద్ సిపి సివి ఆనంద్



**రంగారెడ్డి,నవంబర్14(నేటిదర్శిని) :** తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21 న జరగనున్న డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్ నీ హైదరాబాద్ సీపీ %జు% ఆనంద్ చేతుల మీదగా బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీపీ సివి ఆనంద్ మాట్లాడుతు యువత తల్లిదండ్రుల కలలను సాకారం చేసి జీవితంలో ఉన్నత శిఖరలకు ఎదగాలని చెడు వ్యసనాలకు గురి అయ్యి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని, తల్లిదండ్రులకు మానసిక క్షోభనీ మిగిల్చొద్దన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్, లయన్ అశోక్, సాయినాద్ రెడ్డి, మంత్రి రాజు, చిరంజీవి,శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

## టోకు ధరలూ పైపైకే..



**న్యూఢిల్లీ, (నేటిదర్శిని):** టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గణాంకాలూ పెరిగాయి. గత నెలలో 4 నెలల గరిష్ఠాన్ని తాకినట్టు గురువారం విడుదలైన ప్రభుత్వ వివరాల్లో తేలింది. అక్టోబర్‌లో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం 2.36 శాతంగా నమోదైనట్టు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ ఏడాది జూన్ (3.43 శాతం) తర్వాత ఇదే అత్యధికం. సెప్టెంబర్‌లో 1.84 శాతంగానే ఉన్నది. నిరుడు అక్టోబర్‌లోనైతే మైనస్ 0.26 శాతమే కావడం గమనార్హం. ఇక ఇప్పటికే అక్టోబర్ నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 14 నెలల గరిష్ఠ స్థాయిని తాకుతూ 6.21 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రిటైల్ ఇన్‌ఫ్లేషన్ కట్టడికి పెట్టుకున్న గరిష్ఠ సహన పరిమితి (6 శాతం) కంటే ఎక్కువ.

**ఆహార ధరలే కారణం**

కూరగాయలు తదితర ఆహారోత్పత్తుల ధరలు విపరీతంగా పెరిగినట్టు అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. తయారీ వస్తూత్పత్తుల రేట్లూ పరుగులు పెట్టాయని స్పష్టమైంది. ఈ క్రమంలోనే హోల్‌సేల్ మార్కెట్‌లో ఆహారోత్పత్తుల ధరల సూచీ అక్టోబర్‌లో 13.54 శాతానికి ఎగిసింది. అంతకుముందు నెల సెప్టెంబర్‌లో ఇది 11.53 శాతంగా ఉన్నది. కూరగాయల ధరల్లో 63.04 శాతం పెరుగుదల కనిపిస్తున్నది. సెప్టెంబర్‌లో ఇది 48.73 శాతం. ముఖ్యంగా ఆలుగడ్డ, ఉల్లిగడ్డ ధరలు 78.73 శాతం, 39.25 శాతం శ్రేణిలోనే కదలాడుతున్నాయి. కాగా, రిటైల్ మార్కెట్‌లో ఆహారోత్పత్తుల ధరల సూచీ (సీఎఫ్‌పీఐ) 10.87 శాతానికి ఎగబాకింది.

**వడ్డీరేట్ల కోతలకు బ్రేక్?**

అటు రిటైల్ ద్రవ్యోల్బణం, ఇటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణం.. రెండూ భారీగా పెరిగిన నేపథ్యంలో ఆర్బీఐ వడ్డీరేట్ల కోతల అంచనాలకు బ్రేక్ పడినైట్టెంది. గత నెల్లోనే ఆర్బీఐ తమ మానిటరీ పాలసీని న్యూట్రల్‌కు మార్చింది. ఫలితంగా వచ్చే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు ఇక తగ్గే అవకాశాలే ఉన్నాయని అంతా అనుకున్నారు. కానీ తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. డిసెంబర్‌లో జరుగబోయే ద్రవ్యసమీక్షలోనూ రెపోరేటు యథాతథంగానే ఉండొచ్చంటున్నారు. ఇంకొందరైతే పెరిగేందుకూ ఆస్కారముందన్న అంచనాల్ని వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే కీలక రంగాలపై పెను భారం పడినట్టే. కరోనాతో చతికిలపడిన దేశ ఆర్థిక వ్యవస్థలో తిరిగి ఉత్సాహాన్ని నింపేందుకు వరుసగా వడ్డీరేట్లను తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అదే రీతిలో పెంచుతూపోయిన విషయం తెలిసిందే. ఆపై గత ఏడాది ఏప్రిల్ నుంచి గరిష్ఠ స్థాయిల్లోనే రెపో రేటు (6.50 శాతం)ను ఉంచుతూ వస్తున్నది. మొత్తానికి పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాల్ని మరికొన్ని నెలలు వెనక్కి నెడుతున్నదని చెప్పక తప్పదు.

## మరింత తగ్గిన బంగారం తులంపై రూ.700 దిగిన ధర



**న్యూఢిల్లీ, (నేటిదర్శిని):** రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు అంతే స్పీడ్‌తో కిందకు దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా కొనుగోళ్ల డిమాండ్ పడిపోవడంతో ధరలు మరింత తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లోతులం పుత్తడి ధర రూ.700 దిగొచ్చి రూ.77 వేల స్థాయికి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.77,750గా ఉన్నది.

ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం బంగారం ధర రూ.1,200 దిగి రూ.75,650కి తగ్గింది. అలాగే 22 క్యారెట్ ధర రూ.1,100 తగ్గి రూ.70 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి రూ.69,350గా నమోదైంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో కిలో వెండి రూ.2,310 తగ్గి రూ.90,190కి పరిమితమైంది.

హైదరాబాద్‌లో కిలో వెండి రూ.2,000 తగ్గి రూ.99 వేలుగా నమోదైంది. ఫ్యూచర్ ట్రేడ్ మార్కెట్లో డిసెంబర్ డెలివరీకిగాను బంగారం ధర రూ.800 తగ్గి రూ.73,678కి చేరుకున్నది. అమెరికా ధరల సూచీ గణాంకాలు విడుదలకావడంతో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొన్నదని, అలాగే ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. గోల్డ్ ఫ్యూచర్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 29.10 డాలర్లు తగ్గి రెండు నెలల కనిష్ఠ స్థాయి 2,557.40 డాలర్లకు పడిపోయింది.

## ఎగుమతులు పెరిగాయ్ కానీ..



**న్యూఢిల్లీ, (నేటిదర్శిని):** దేశీయ వాణిజ్య ఎగుమతులు గత నెల అక్టోబర్‌లో నిరుడుతో పోల్చితే 17.25 శాతం పెరిగి రెండేండ్ల గరిష్ఠాన్ని తాకుతూ 39.2 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అయితే వాణిజ్య లోటు కూడా 27.14 బిలియన్ డాలర్లకు పెరగడం గమనార్హం. సెప్టెంబర్‌లో ఇది 20.78 బిలియన్ డాలర్లే. ఎగుమతులు-దిగుమతుల మధ్యగల వ్యత్యాసాన్నే వాణిజ్య లోటు అంటారన్న విషయం తెలిసిందే.

గురువారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం గత నెలలో దేశంలోకి వచ్చిన దిగుమతుల విలువ 66.34 బిలియన్ డాలర్లు. గత ఏడాది ఇదే నెలతో చూస్తే 3.9 శాతం ఎక్కువ. కాగా, ముడి చమురు దిగుమతులు 13.34 శాతం పెరగడమే ఇందుకు కారణమని చెప్తున్నారు. మరోవైపు ఏప్రిల్-అక్టోబర్‌లో చైనా దిగుమతులు 65.89 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. నిరుడుతో పోల్చితే 9.8 శాతం పెరగడం గమనార్హం. మరోవైపు ఇదే సమయంలో చైనాకు భారతీయ ఎగుమతులు 9.37 శాతం పడిపోయి 8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే అమెరికాకు 6.31 శాతం ఎగిసి 47.24 బిలియన్ డాలర్లకు పెరిగాయి.


# పనిలో బిజీగా ఉన్నా.. డబ్బింగ్ చెబుతున్న రష్మిక



(నేటి దర్శిని) సినిమా : అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న చిత్రం 'పుష్ప 2:ది రూల్'. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ చెప్పే పనిలో ఉన్నారు రష్మిక. ఆ ఫొటోలను బుధవారం సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'పనిలో బిజీ అయ్యాను, సెకండాఫ్‌కు డబ్బింగ్ చెబుతున్నాను. 'పుష్ప 2' గురించి మాటల్లో చెప్పలేను. ప్రథమార్థం అద్భుతంగా ఉంటుంది. ద్వితీయార్థం అంతకు మించి అనేలా ఉండబోతోంది. ఇంకొన్ని రోజుల్లో చిత్రీకరణ పూర్తవనుంది. దీంతో చిత్రబృందాన్ని ఇకపై మిస్ అవుతున్నానే అనే ఆలోచన బాధ కలిగిస్తుంద'న్నారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు. డిసెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీలీల చేస్తున్న ప్రత్యేక గీతాన్ని ఇటీవలే చిత్రీకరించారు. ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ, రావు రమేశ్ కీలక పాత్రలు

# ఈ ఏడాది కలిసొచ్చింది

(నేటి దర్శిని) సినిమా : "మట్కా' చిత్రంలో సుజాత అనే అమాయకమైన అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. మూడు భిన్నమైన కాల వ్యవధుల్లో నా క్యారెక్టర్ సాగుతుంది. ఒక జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ ఎమోషనల్‌గా ఉంటుంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ఈ భామ తాజాగా 'మట్కా' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. వరుణ్‌తేజ్ హీరోగా కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'ఈ ఏడాది బాగా కలిసొచ్చింది. 'లక్కీ భాస్కర్' విజయం సాధించింది. ఇప్పుడు 'మట్కా' విడుదలకానుంది. ఇదే నెలలో 'మెకానిక్ రాకీ' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఇలా ఒకే నెలలో మూడు చిత్రాలు రావడం స్పెషల్ మూమెంట్‌గా భావిస్తున్నా' అని చెప్పింది. 'మట్కా' సినిమాలో తాను పోషించిన సుజాత పాత్ర గురించి మాట్లాడుతూ 'తను ఎప్పుడు ఆశావహ దృక్పథంతో కనిపిస్తుంది. హీరో వాసు జీవితంలో ఓ వెలుగులా ఉంటుంది. ప్రతీ అమ్మా యి నా పాత్రతో కనెక్ట్ అవుతుంది. ముఖ్యంగా భిన్న కాలాల్లో నా పాత్ర పరివర్తన చెందే తీరు ఆసక్తికరంగా అనిపిస్తుంది. యుక్త వయస్సు పాత్రలో వింటేజ్ లుక్‌లో కనిపిస్తాను. ఆ తర్వాత జీవితం లోని దశలు మారేకొద్ది నా లుక్స్ మారుతుంటాయి. ఇది పీరియాడిక్ డ్రామా కాబట్టి ఈ సినిమా విషయంలో చాలా హోమ్‌వర్క్ చేశాను' అని చెప్పింది.



# 'అమరన్' గెటప్‌లో భార్యకు సర్‌ప్రైజ్ ఇచ్చిన శివ కార్తికేయన్..

(నేటి దర్శిని), సినిమా :తమిళ కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా.. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. అయితే ఇదే పాత్రలో ఇంటికి వెళ్లి తన భార్యకు సర్‌ప్రైజ్‌ను ఇచ్చాడు శివ కార్తికేయన్.

శివ కార్తికేయన్ భార్య ఆర్తి కిచెన్‌లో పని చేసుకుంటుండగా.. అమరన్ మేజర్ ముకుంద్ గెటప్‌లో వెళ్లి సర్‌ప్రైజ్‌ను ఇచ్చాడు శివ కార్తికేయన్. ఇక శివను చూసిన ఆర్తి ఒక్కసారిగా షాక్ తింటుంది. కాగా





# పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో జి.పి.డి.పి పై అవగాహన సదస్సు



(నేటి దర్శిని) పరవాడ నవంబర్ 14 : అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక జి.ఆర్.డి.పి తయారీ పై ఎం.పి.టి.సి లకు, సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్ %డ%ఆర్.డి ధర్మారావు సభ్యులుకు గ్రామ అభివృద్ధి ప్రణాళికలు ఏ విధంగా తయారు చేయాలని,అదే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఏ విధంగా ఖర్చు చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి మండలం లో గల అన్ని పంచాయతీలకు సంబంధించి 2025-26 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అత్యవసర పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను సద్వినియోగం చేసి పంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పిటిసి పి. ఎస్ రాజు గారు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, పరవాడ మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అమర్నాధ్, మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



(నేటి దర్శిని) పరవాడ నవంబర్ 14 : పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ నందు శ్రీ అభయాంజనేయ స్వామి వారి 11 వ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రివర్యులు, వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి, సత్కరించారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా అభయాంజనేయ స్వామి వారికి పూజ కార్యక్రమాలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఘనంగా నిర్వహిస్తున్నందున వారిని అభినందించారు. ఈ 11వ వార్షికోత్సవం సందర్భంగా నన్ను ఆహ్వానించినందుకు చాలా ఆనందంగా ఉందని, స్వామివారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని సుభిక్షంగా ఆనందంగా ఉండేలా స్వామివారిని చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పిటిసి పైల సన్యాసి రాజు , పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, గొర్లివాన్ని పాలెం సర్పంచ్ గొర్లి